


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 122 | 23-07-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00





## కాంగ్రెస్ అగ్రనేతల
# అరెస్ట్‌కు నిరసన

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తదితరుల అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టింది. కొడంగల్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను అమ్ముకుంటున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.


2లో

దిల్లీలో నిన్న రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ కొడంగల్‌లోని అంబేద్కర్ కూడలిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... నీట్ ప్రశ్నపత్రాలను పల్లీబఠానీల్లా కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని ధ్వజమెత్తారు.

### కొడంగల్‌లో రేవంత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సిఎం డిమాండ్

## కాంగ్రెస్ ఓట్లు తొలగించేందుకు
# బిజెపి ఎత్తులు

### కొడంగల్‌లో నన్ను దెబ్బతీయాలని కుట్రలు
### ఓట్లు పోకుండా జాగ్రత్తలు తీసుకోండి
### సర్‌పై బూత్‌లెవల్ కార్యకర్తలతో సిఎం రేవంత్

కొడంగల్ ప్రజలు, కార్యకర్తల ఆశీర్వాదంతోనే కాంగ్రెస్‌కు రాష్ట్రానికి నాయకత్వం వహించే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్‌లో పర్యటించిన సీఎం.. స్థానిక నాయకులు, బీఎల్‌ఏలతో సర్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'కొడంగల్‌లో నన్ను దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో దెబ్బతీయాలంటే పునాదులు దెబ్బతీయాలని చూస్తున్నారు.

2

## ట్రైనీ ఉదయ్ కృష్ణారెడ్డి
# కేసు విచారణ

### సోమవారానికి వాయిదా వేసిన హైకోర్టు
### విచారణకు రంగంలోకి దిగిన ఉమెన్ సేఫ్టీ డిసిపి లావణ్య



ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి పిటిషన్‌పై విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. కేసుకు సంబంధించిన వివరాలు సమర్పించాలంటూ పోలీసులను ఆదేశించింది. పిటిషనర్ ట్రైనీ ఐపీఎస్ గా ఉన్నారని.. అప్పటి వరకు తదుపరి చర్యలు చేపట్టకుండా పోలీసులను ఆదేశించాలంటూ అతని తరఫు న్యాయవాది కోరినా హైకోర్టు అంగీకరించలేదు. తప్పుడు ఆరోపణలతో పోలీసులు కేసు నమోదు చేశారని, ఆ కేసును కొట్టివేయాలని ఉదయ్ కృష్ణారెడ్డి పిటిషన్‌లో కోరారు.

2



## మూడోరోజూ పార్లమెంట్‌లో
# గందరగోళం

### విపక్షాల నిరసనలతో హోరెత్తిన సభ
### నల్ల చొక్కలాతో పార్లమెంట్ ముందు విపక్షాల నిరసన

2

## తెలంగాణకు కేంద్రం
# శుభవార్త

### 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలుకు ఆమోదం

2

తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం భుభవార్త తెలిపింది.రాష్ట్రంలో రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా వడ్ల కొనుగోలు చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న కొనుగోలు లక్ష్యానికి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో రైతులకు పెద్ద ఊరట లభించనుంది.

## చలో సంసద్‌పై
# పోలీసుల లాఠిన్యం

కాక్రోచ్ జనతాపార్టీ 'చలో సంసద్' మార్చ్‌లో భాగమైన నిరసనకారులపై పోలీసు లాఠీఛార్జ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే.. దాని అత్యవసర విచారణకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది.


2

## దాశరథికి కెసిఆర్ శ్రద్ధాంజలి
### అస్తిత్వ స్ఫూర్తిని కొనసాగిద్దామని పిలుపు

హైదరాబాద్,

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తన కలాన్ని, గళాన్ని వినిపించిన కవి, రచయిత దాశరథి కృష్ణమాచార్యులు అందించిన తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ స్ఫూర్తి కొనసాగిద్దాం అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. దాశరథి జయంతి సందర్భంగా కె చంద్రశేఖర్ రావు ఘన నివాళులు అర్పించారు. వారి కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. జైలు గోడల నడుమ బంధీ అయికూడా..'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అంటూ గర్జించిన తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ సమర యోధుడు దాశరథి అని కేసీఆర్ కొనియాడారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వ పరిరక్షణ కోసం రాజులనే ఎదిరించిన కలం వీరుడు దాశరథి కృష్ణమాచార్యులు అందించిన స్ఫూర్తి తెలంగాణ సమాజానికి నేటి అవసరం అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## ప్రధాని ఇంటిముందు ధర్నాకు
# కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్

### ఖర్గే నివాసానికి వెళ్లి...గుట్టుచప్పుడు కాకుండా ధర్నా
### పోలీసులను ఆయోమయంలోకి నెట్టి కాంగ్రెస్ తీరు

న్యూఢిల్లీ,

ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని మోదీ నివాసం ముందు మంగళవారం కాంగ్రెస్ నేతలు మెరుపు ధర్నా చేపట్టిన విషయం పక్కా ప్లాన్‌తో చేపట్టినట్లు తెలుస్తోంది. నీట్ పేపర్ లీకేజీతో పాటు సీజేపీ కార్యకర్తలపై లాఠీఛార్జ్ అంశంలో ఆ ధర్నా నిర్వహించారు. అయితే కట్టుదిట్టమైన లోక్ కళ్యాణ్ మార్గ్ కు కాంగ్రెస్ నేతలు అంతా ఎలా వెళ్లారని ఢిల్లీ పోలీసులు ఇప్పుడు ఆరా తీసే పనిలో పడ్డారు. వాస్తవానికి మంగళవారం కాంగ్రెస్ నేత మల్లిఖార్జున్ ఖర్గే బర్త్‌డే సెలబ్రేట్ చేసుకున్నారు. ఆ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనేందుకు ఖర్గే ఇంటికి కాంగ్రెస్ నేతలు వెళ్లారు. సెంట్రల్ ఢిల్లీలోని రాజాజి మార్గ్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే నివాసం ఉన్నది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో పాటు అనేక మంది ఎంపీలు తొలుత మల్లిఖార్జున్ ఖర్గే ఇంటికి వెళ్లారు.

# కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టుకు నిరసన

## కాంగ్రెస్ ఓట్లు తొలగించేందుకు బిజెపి ఎత్తులు

### కొడంగల్‌లో నన్ను దెబ్బతీయాలని కుట్రలు

### ఓట్లు పోకుండా జాగ్రత్తలు తీసుకోండి

### సర్‌పై బూత్‌లెవల్ కార్యకర్తలతో సిఎం రేవంత్



**వికారాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కొడంగల్ ప్రజలు, కార్యకర్తల ఆశీర్వాదంతోనే కాంగ్రెస్‌కు రాష్ట్రానికి నాయకత్వం వహించే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్‌లో పర్యటించిన సీఎం.. స్థానిక నాయకులు, బీఎల్‌ఏలతో సర్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'కొడంగల్‌లో నన్ను దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో దెబ్బతీయాలంటే పునాదులు దెబ్బతీయాలని చూస్తున్నారు. పేర్లు వేరైనా బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటే. కొడంగల్‌లో కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగించాలని చూస్తున్నారు. ఇంట్లో పొగ పెడితే రేవంత్ రెడ్డి బయటకు రాకుండా ఉంటారని కుట్రలు చేస్తున్నారు. ఎదురు నిలబడలేక దొంగదెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారు. కొడంగల్‌లో కుట్రలు చేసేవారిని బొంద పెట్టే బాధ్యత మీపై ఉందని సిఎం అన్నారు. 119 నియోజకవర్గాలను అభివృద్ధి చేయడం కోసం రోజుకు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవడంలేదని సీఎం తెలిపారు. ఆగస్టు 3 వరకు సర్ గడువు ఉందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం 2,51,255 ఓట్లున్నాయని.. కానీ 1,96,626 ఓట్లు మాత్రమే సర్‌లో నమోదు చేసుకున్నారని.. మిగిలిన 54,635 నమోదు చేసుకోలేదని సీఎం తెలిపారు. మొత్తం ఓట్లలో ఇంకా 22 శాతం నమోదు జరగలేదని చెప్పారు. ఆ ఓట్లను తొలగిస్తే ప్రమాదం పొంచి ఉందన్నారు. వారందరినీ తిరిగి నమోదు చేయించాల్సిన బాధ్యత బీఎల్‌ఏలపై ఉందన్నారు. ఓటు పోగొట్టుకుంటే గుర్తింపు ఉండదని సీఎం తెలిపారు. ఓటు లేకుంటే చనిపోయిన వారితో సమానమన్నారు. కార్యకర్తగా ఇంటింటికీ వెళ్లి ఓటరు వెరిఫికేషన్ ఫారం నమోదు చేయించాలని నేతలకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఓట్లు తొలగించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటై కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయాలని గూడుపుఠాణి చేస్తున్నాయని మండిపడ్డారు. ఓటర్ల వివరాలు ఎన్నికల అధికారులకు అందించాల్సిన బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్లపైనే ఉందన్నారు. ఈనెల 30లోగా నూటికి నూరు శాతం కొడంగల్ నియోజకవర్గంలో ప్రక్షాళన పూర్తి కావాలని తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటు కోల్పోవడానికి వీల్లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## కొడంగల్‌లో రేవంత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సిఎం డిమాండ్

**వికారాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ తదితరుల అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టింది. కొడంగల్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను అమ్ముకుంటున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దిల్లీలో నిన్న రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ కొడంగల్‌లోని అంబేడ్కర్ కూడలిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... నీట్ ప్రశ్నపత్రాలను పల్లీబఠానీల్లా కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ పార్టీలకతీతంగా దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని, ప్రజా ఆందోళనలు పరిగణనలోకి తీసుకుని ధర్మేంద్ర ప్రదాన్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రాలు అమ్ముకున్న వారిని అరెస్టు చేసి







జైల్లో పెట్టాలన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ధర్మేందప్రదాన్ చెలగాటం ఆడారు. ఆయన రాజీనామా చేయాలని దిల్లీలో యువత ఆందోళన చేపట్టింది. పార్లమెంటరీ వ్యవస్థలో ప్రజా సమస్యల్ని ప్రస్తావించడం ప్రజాప్రతినిధుల బాధ్యత. 20వ తేదీ నుంచి ప్రారంభమైన పార్లమెంట్ ఉభయసభల్లో.. ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై చర్చించాలని కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి అడిగినా ప్రభుత్వం అనుమతించడం లేదు. లోక్‌సభ స్పీకర్ అంగీకరించడం లేదు. ప్రజాస్వామ్యానికి ఇది దురదృష్టకరమైన పరిస్థితి. దిల్లీ పోలీసులు రాహుల్‌గాంధీని కొడితే ఆయన ముక్కులో నుంచి రక్తం కారింది. ఈ దేశం కోసం రక్తం చిందించడంలో రాహుల్ గాంధీ మొదటివారు కాదు.. చివరివారూ కాదు. ఆనాడు మహాత్మాగాంధీ తెల్లదొరలతో కొట్లాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు. గాంధీజీని పొట్టన పెట్టుకున్న గాడ్సే వారసులు మీరు అంటూ భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు.
అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. ఆడపిల్లలపై దాడి చేశారని.. విద్యార్థుల తలలు పగలగొట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడంలేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియదన్నారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని చెప్పుకొచ్చారు. పేపర్ లీక్‌పై పార్లమెంటులో చర్చ జరగకుండా అడ్డుకున్నారని.. రాహుల్ గాంధీపై పాశవిక దాడితో ఆయన రక్తం నేలకు చిందిందన్నారు. దేశం కోసం రక్తం చిందించడం గాంధీ కుటుంబానికి కొత్త కాదని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్నా సోనియా గాంధీ ప్రధాని పదవి తీసుకోలేదని.. మంత్రి పదవి కూడా చేపట్టలేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా ఖర్గేను నియమించారు తప్ప పదవులు తీసుకోలేదని చెప్పుకొచ్చారు. 2019 ఇంటర్ ఫలితాల్లో కేటీఆర్ బినామీ సంస్థ గ్లోబరీనా అవకతవకలకు పాల్పడి విద్యార్థుల ప్రాణాలు బలిగొందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.
ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పప్పులు ఉడకవని పేరు మార్చుకుని గ్లోబరీనా సంస్థ కేంద్రం వద్దకు వెళ్లిందని.. అప్పుడే ఆ సంస్థపై క్రిమినల్ కేసులు పెట్టి ఉంటే ఇప్పుడు ఇలా జరిగి ఉండేది కాదన్నారు. నీట్ పరీక్ష నిర్వహించడంతో దొంగతనం చేయొచ్చన్న ధైర్యం వాళ్లకు వచ్చిందని విమర్శించారు. అఃషాఇలో జరిగిన అక్రమాలు, నీట్ పరీక్ష పేపర్ లీకేజ్‌పై విద్యార్థులు నిరసన తెలిపారని అన్నారు. లాఠీలు కాంగ్రెస్‌కు కొత్త కాదని.. ఆంగ్లేయులతో పోరాడి తరిమికొట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. దేశాన్ని దోచుకుంటుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. యువత పక్షాన నిలిచి మోదీపై పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అందరం కలిసి పోరాటం చేసి మోదీని గద్దె దించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
తొలుత రేవంత్‌రెడ్డి నివాసం నుంచి కొడంగల్‌లోని అంబేడ్కర్ కూడలి వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో స్థానిక నేతలు భారీ ఎత్తున పాల్గొన్నారు. బిజెపికి, కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ట్రైనీ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు విచారణ

### సోమవారానికి వాయిదా వేసిన హైకోర్టు

### విచారణకు రంగంలోకి దిగిన ఉమెన్ సేఫ్టీ డిసిపి లావణ్య

**హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి**

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి పిటిషన్‌పై విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. కేసుకు సంబంధించిన వివరాలు సమర్పించాలంటూ పోలీసులను ఆదేశించింది. పిటిషనర్ ట్రైనీ ఐపీఎస్ గా ఉన్నారని.. అప్పటి వరకు తదుపరి చర్యలు చేపట్టకుండా పోలీసులను ఆదేశించాలంటూ అతని తరఫు న్యాయవాది కోరినా హైకోర్టు అంగీకరించలేదు. తప్పుడు ఆరోపణలతో పోలీసులు కేసు నమోదు చేశారని, ఆ కేసును కొట్టివేయాలని ఉదయ్ కృష్ణారెడ్డి పిటిషన్‌లో కోరారు. తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదు మేరకు అతనిపై అత్తాపూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. లైంగికంగా వేధించడంతో పాటు.. వ్యక్తిగత వీడియోలను తన భర్తకు పంపించి ఇబ్బందులకు గురి చేశాడని బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసును పోలీసు ఉన్నతాధికారులు ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు బదిలీ అనంతరం డీసీపీ లావణ్య బుధవారం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీకి చేరుకుని దర్యాప్తు పక్రియను ప్రారంభించారు. కేసులో ఫిర్యాదు చేసిన ట్రైనీ ఐపీఎస్ అధికారి వాంగ్మూలాన్ని నమోదు చేయడానికి ఆమె అకాడమీకి వెళ్లారు. అకాడమీలో ఉన్నతాధికారుల సమక్షంలో ట్రైనీ ఐపీఎస్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు. ఈ వాంగ్మూలం కేసు దర్యాప్తులో అత్యంత కీలకంగా మారే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు, అందుబాటులో ఉన్న డిజిటల్, ఇతర ఆధారాలు, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలను సమగ్రంగా పరిశీలించనున్నారు. మహిళా భద్రతకు సంబంధించిన అంశం కావడంతో ఈ కేసును ఉమెన్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసు దర్యాప్తు సమయంలో అకాడమీలోని అధికారులు, సహచర ట్రైనీలు, ఇతర సంబంధిత వ్యక్తుల వివరాలను కూడా సేకరించే అవకాశం ఉంది. కేసుకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలించి వాస్తవాలను ప్రత్యేక దర్యాప్తు బృందం వెలుగులోకి తీసుకురానుంది. డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ స్వయంగా పర్యవేక్షిస్తున్న ఈ విచారణలో ట్రైనీ ఐపీఎస్ అధికారి ఇచ్చే వాంగ్మూలం కీలక ఆధారంగా మారనుంది. ఈ తాజా పరిణామాలతో ఉదయ్ కృష్ణారెడ్డి కేసు దర్యాప్తు మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది.

## మూడోరోజూ పార్లమెంట్‌లో గందరగోళం

### విపక్షాల నిరసనలతో హోరెత్తిన సభ

### నల్ల చొక్కలాతో పార్లమెంట్ ముందు విపక్షాల నిరసన

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

వరుసగా మూడో రోజు కూడా పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యులు వాయిదా తీర్మానాలపై చర్చకు పట్టబట్టడంతో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. బుధవారం కూడా లోక్‌సభ, రాజ్యసభలో గందరగోలం నెలకొన్నది. దీంతో రెండు సభలు 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ చేపట్టాలని లోక్‌సభలో విపక్షాలు డిమాండ్ చేశాయి. సభను ఆర్డర్‌లోకి తెచ్చేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించారు. కానీ ఫలితం కనిపించలేదు. ప్రశ్నోత్తరాల సమయం జరిగే రీతిలో విపక్షాలు సహకరించాలని ఆయన కోరారు. ఎటువంటి సమస్యపైన అయినా చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. కానీ విపక్ష సభ్యులు వినిపించుకోలేదు. నినాదాలు చేశారు. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలవరకు వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా విపక్షాలు సీజేపీపై లాఠీచార్జ్ అంశాన్ని చర్చించాలని పట్టుపట్టాయి. కానీ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ వ్యతిరేకించారు. గందరగోళ నేపథ్యంలో సభను 12 వరకు వాయిదావేశారు. మరో వైపు విపక్ష ఎంపీలు ఇవాళ నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఆవరణలో ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన చేశారు. నీట్ పేపర్ లీకేజీ అంశంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా నల్ల దుస్తులు ధరించినట్లు కాంగ్రెస్ ఎంపీ పవన్ ఖేరా ఆరోపించారు.



## తెలంగాణకు కేంద్రం శుభవార్త

### 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలుకు ఆమోదం

**హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం భుభవార్త తెలిపింది.రాష్ట్రంలో రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా వడ్ల కొనుగోలు చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న కొనుగోలు లక్ష్యానికి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో రైతులకు పెద్ద ఊరట లభించనుంది. కేంద్ర ప్రభుత్వం సవరించిన వరి కొనుగోలు అంచనాను బియ్యం రూపంలో 43 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా తెలంగాణలో రైతులు పండించిన ధాన్యానికి మరింత మార్కెట్ భరోసా లభించనుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించింది. ఇదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వాహనాల స్థాన నిర్ధారణ వ్యవస్థ అమలుపై కూడా కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలోని అన్ని అర్హత గల వాహనాల్లో వీఎల్టీఎస్ వ్యవస్థను పూర్తిగా అమలు చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. ఈ వ్యవస్థ ద్వారా వాహనాల కదలికలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించే అవకాశం ఉండటంతో భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయి. అంశాలపై పార్లమెంట్‌లో కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కలిశారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వడ్ల కొనుగోలు అంచనాను పెంచినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రబీ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధరతో కొనుగోలు జరిగేలా కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వ్యవసాయ రంగానికి ఊతమివ్వనుంది. అదనపు కొనుగోళ్లతో రైతులకు ఆర్థిక భరోసా పెరగడంతో పాటు రాష్ట్రంలో ధాన్యం సేకరణ పక్రియ మరింత సాఫీగా సాగేందుకు అవకాశం ఏర్పడింది.

## చలో సంసద్‌పై పోలీసుల లాఠిన్యం

### అత్యవసర చర్చకు సుప్రీం తిరస్కరణ

**న్యూఢిల్లీ,**

కాక్రోచ్ జనతాపార్టీ 'చలో సంసద్' మార్చ్‌లో భాగమైన నిరసనకారులపై పోలీసు లాఠీఛార్జ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే.. దాని అత్యవసర విచారణకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని.. అలాగే పిటిషనర్ కూడా తన సమయాన్ని వృథా చేసుకోవద్దని ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా..'మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ పిటిషన్ అత్యవసర విచారణకు దిల్లీ హైకోర్టు కూడా నిరాకరించిన సంగతి తెలిసిందే. ఈ అంశంలోకి తమను లాగొద్దని వ్యాఖ్యానించింది. దాంతో ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఈ లాఠీఛార్జిపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని పిటిషనర్ కోరారు. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన చలో పార్లమెంటు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వేల మంది సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారికేడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకుని బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడంతో ఆ ప్రాంతం రణరంగాన్ని తలపించింది.

## బాసర ఆలయంలో వరుణయాగం

### వర్షాలు కురవాలని యాగ నిర్వహణ

**బాసర,**

చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో బుధవారం వరుణయాగం నిర్వహించారు. ఎల్‌నినో ప్రృభావంతో వర్షాలు కురియక పోవడంతో వరుణ యాగం చేపట్టారు. ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి ఆధ్వర్యంలో వరుణయాగాన్ని మంగళ వాయిద్యాలతో బాలలయం నుండి వైదికశాల ప్రవేశం అనంతరం గురు ప్రార్థన, వరుణయాగ సంకల్పం, గణపతి పూజ, పుణ్యహవాచణం, నాంది ముఖం, నవగ్రహ మండప వరుణ కళశస్థాపన, అగ్ని ప్రతిష్ట, వరుణ జపములు స్థాపిత దేవతా పూజ హోమములు, నిర్వహించారు. ఆలయ ఈఓ అంజని దేవి మాట్లాడుతూ వర్షాలు బాగా కురిసి పాడి పంటలు పండి రాష్ట్ర,దేశ ప్రజలు అందరూ ఆనందంగా ఉండాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఈవో తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈవో గంగ శ్రీనివాస్, సూపరింటెండెంట్ లు శివరాజ్, సంజీవ రావు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి టూవీలర్‌ను ఢీకొన్న ట్యాంకర్

### యువకుడు మృతి..మరొకరికి తీవ్ర గాయాలు

**హైదరాబాద్,**

ఔటర్‌ను ఆనుకుని నార్సింగి–పుప్పాలగూడ టోల్‌గేట్ వద్ద వాటర్ ట్యాంకర్ బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన ట్యాంకర్.. బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న సుశీల్ కుమార్(28) అనే యువకుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి సురేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం తర్వాత అదుపు తప్పిన ట్యాంకర్ మరో కారు, స్కూటీని కూడా ఢీ కొట్టింది. దీంతో మొత్తం మూడు వాహనాలను వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. సమాచారం అందిన వెంటనే నార్సింగి పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ట్యాంకర్ డ్రైవర్ రంజిత్ సింహాను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. అలాగే గాయపడిన సురేష్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. సుశీల్ మృతి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఆగివున్న లారీని ఢీకొన్న డిసిఎం ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ మృతి

**పెద్దపల్లి,**

రామగుండం ఎన్టీపీసీ రాజీవ్ రహదారిపై బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చత్తీస్‌గఢ్‌కు చెందిన వ్యక్తులు మృతిచెందారు. గోదావరిఖని వైపు వెళ్తున్న ఓ లారీ టైరు పంక్చర్ కావడంతో రోడ్డుపై నిలిపివేయగా, అదే మార్గంలో చత్తీస్‌గఢ్ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం వెనుక నుంచి లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం క్యాబిన్ పూర్తిగా ధ్వంసమై డ్రైవర్, క్లీనర్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందగా, క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసు సిబ్బంది బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టి బొమ్మ దగ్ధం



**అక్షర కలం సిద్దిపేట జూలై 22:**

నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అత్యంత దారుణంఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడానికి నిరసనగా నంగునూర్ మండల కేంద్రం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేధర్ ప్రధాన్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోనాగరాజు పల్లీ సర్పంచ్ ముక్కెర లింగం మండల బీసీ సెల్ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాడ్ల రమేష్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాగు శ్రీకాంత్ యాదవ్ ౦షి సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ,మండల నాయకులు గౌరబోయిన సంపత్ , దాసరి కిషన్,రాగుల కనకయ్య, అంకషపూర్ గ్రామ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, పాలకులు అధ్యక్షులు బస్వరాజు రాములు,కొండంరాజుపల్లి గ్రామ అధ్యక్షులు బండి తిరుపతి,నాగరాజుపల్లి బాలయ్య,తుపాకుల శ్రీనివాస్,సందబోయిన తిరుపతి,ఆరేపల్లి సురేష్, పాలెపు నర్సింలు, పంగ శేఖర్ సుంకరిశేఖర్,గణపురంభాను ,బంగారి నర్సింలు, మైసయ్య ఆవుల నాగరాజు,దబ్బెట మహేష్, సాంబయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ. ఎస్. ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

## జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ కి వినతి పత్రం

**అక్షర కలం సిద్దిపేట జూలై 22:**



ఈ రోజు సిద్దిపేట జిల్లా కేంద్రం లో ఈ స్ ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలనీ సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ ని ఈ స్ ఐ జాయింట్ డైరెక్టర్ పద్మా మేడం సూచనల మేరకు ఈ స్ ఐ సివిల్ అసిస్టెంట్ సర్జన్ణతీ. బాలకిసాన్ సార్ ఆధ్వర్యంలో కలిసి కోరడమైనది.

ఈ జిల్లాలో దాదాపు 11వేల మంది ఈఎస్ఐ లబ్ధిదారులు ఉన్నారని వీరందరూ పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారని ప్రైవేటు కార్పోరేటు వైద్యం చేయించుకోలేని పరిస్థితి లో ఉన్నారని ఒకవేళ ఈఎస్ఐ కి వెళ్లాలంటే హైదరాబాద్ కి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని కావున సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేస్తే 11 వేల కుటుంబాలకి ఈఎస్ఐసేవలుఅందుబాటులోకి వస్తాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.వెంటనే స్పందించిన మంత్రి ఫైల్ పై సంతకం చేసి త్వరలోనే ఈఎస్ఐ హాస్పిటల్ ప్రారంభమయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ తలారి ప్రవీణ్ కుమార్, ఈ స్ ఐ ఫార్మాసిస్ట్ సంతోష్ కుమార్, ప్రణయ్, పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరూ భాగస్వాములు కావాలి..కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, జూలై 22 (అక్షర కలం):**

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్




కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాల వారీగా నమోదైన కేసులపై సమీక్ష చేసి నెలవారీ, వార్షిక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ... విద్యాసంస్థలు, దుకాణాల్లో నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డీఈవో చైతన్య జైనీ పాఠశాలల్లో మాదకద్రవ్యాల నిరోధక క్లబ్బులు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, డీడబ్ల్యూఓ సరస్వతి తమ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యలను వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మల్లన్నపల్లిలో వర్షాల కోసం బోనాలు

**వీణవంక, జూలై 22 ( అక్షర కలం ) :**

వీణవంక మండలంలోని మల్లన్నపల్లి గ్రామంలో బుధవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలందరూ బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని వర్షాలు సమృద్ధిగా కురిసి, గ్రామాన్ని చల్లగా చూడాలని, పంటలు బాగా పండి పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకుంటూ భూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ తల్లి అమ్మవార్లకు బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. గ్రామ సర్పంచ్ కలకొండ సరోజనమధుకర్ రెడ్డి మాట్లాడూతూ.. ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సాంప్రదాయబద్ధంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# నర్సింగాపూర్‌లో వైభవంగా వారాహి నవరాత్రి ఉత్సవాలు..

**వీణవంక, జూలై 22 ( అక్షర కలం ) :**



వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ పాదుకాపీఠంలో శ్రీ భూ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో సాగుతున్నాయి. గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా బుధవారం ఎనిమిదొవ రోజు సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.?జమ్మికుంట (శివాలయం) భవాని భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ లలితా సహస్రనామ పారాయణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాదుకాపీఠంలో ప్రతిరోజూ సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, దివ్య పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.అమ్మవారి దర్శనం కోసం పరిసర గ్రామాల నుండి భక్తులు, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి వారాహి మాతను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మొత్తం తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు..

# నీటి పైప్‌లైన్ లీకేజీలపై అప్రమత్తంగా ఉండాలి.. మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట, జూలై 22 (అక్షర కలం):**

జమ్మికుంట పట్టణంలోని 30 వార్డుల్లో తాగునీటి పైప్‌లైన్



లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వాటర్ సప్లై సిబ్బందిని ఆదేశించారు. వర్షాకాలంలో లీకేజీల వల్ల కలుషిత నీరు సరఫరై ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మేనేజర్ జి. రాజిరెడ్డి, వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

# భూసేకరణ పనులు వేగవంతం చేయాలి ... కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, జూలై 22 (అక్షర కలం):**



జిల్లాలోని సాగునీటి, రైల్వే, జాతీయ రహదారి, మానేరు రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి గడువులోగా లక్ష్యాలు పూర్తి చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్ మానేరు, గౌరవెల్లి, కాకతీయ కాలువ, కాళేశ్వరం ప్రాజెక్టు,కొత్తపల్లి--మనోహరాబాద్ రైల్వే లైన్, కరీంనగర్--జగిత్యాల ఫోర్‌లేన్, మానేరు రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిని సమీక్షించారు. పెండింగ్ సర్వేలు త్వరగా పూర్తి చేసి, ప్రభావిత రైతులకు పరిహారం, పునరావాస చర్యలు ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు. కోర్టు కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, భూసేకరణ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

## భూత్పూర్ తహశీల్దార్ కార్యాలయం, పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్ నగర్. జూలై 22.అక్ష కలం :**




భూ భారతి, మీ సేవకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం భూత్పూర్ మండలంలో పర్యటించిన ఆమె తహశీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి, మీ సేవ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో విచారణ అవసరమైన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. మండలంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్యుమరేషన్ ఫారాలను స్వీకరించాలని ఆదేశించారు. వారం రోజుల్లో ఫారాల స్వీకరణ పూర్తి చేసి, డిజిటైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తిచేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కిషన్ పాల్గొన్నారు.

**అసాధారణ ఫలితాలపై వెంటనే స్పందించాలి**

అనంతరం భూత్పూర్ పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన స్వయం సహాయక సంఘాల సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య పరీక్షలకు సంబంధించిన ఫాలోఅప్ వివరాలను నమోదు చేసేందుకు రిజిస్టర్‌లో ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రయోగశాల రికార్డులను తనిఖీ చేసి.. పరీక్షల్లో అసాధారణ ఫలితాలు వచ్చిన వారిని వెంటనే సంప్రదించి అవసరమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీలో రోజువారీ ఓపీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు రోజుకు 40 నుంచి 50 మంది, సాధారణ ఓపీకి 80 నుంచి 100 మంది వరకు వస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్‌తో పాటు రొటీన్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రతి బుధ, శనివారాల్లో టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ ఆఫీసర్ అబ్దుల్ రబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్రం కుట్ర...

**రాహుల్ గాంధీని చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోంది..**

**లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో బీజేపీ చెలగాటం..**

**నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి.. నీలం మధు ముదిరాజ్**

**సంగారెడ్డి ప్రతినిధి అక్షరకలం..**

దేశంలో ప్రజాస్వామ్యాన్ని పూడ్చిపెట్టి, ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర కుట్రలు చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ నీలం మధు ముదిరాజ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల తరఫున నిలబడి కేంద్రాన్ని నిలదీస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజాదరణను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని, అందులో భాగంగానే ఆయనతో పాటు ప్రతిపక్ష నేతలను అక్రమంగా అరెస్ట్ చేయిస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ తో పాటు ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా




చేయాలన్న డిమాండ్‌తో ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన 'చలో లోక్ భవన్' నిరసన కార్యక్రమంలో నీలం మధు ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరమ్మ విగ్రహం వద్దకు వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు యువతతో కలిసి ఆయన రాజ్ భవన్ వైపు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో బీజేపీ ప్రభుత్వం దారుణంగా చెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా నీట్ పేపర్ లీకేజీ కుంభకోణంతో విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టారని విమర్శించారు. ఈ దారుణమైన వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కక్షసాధింపు చర్యలతో ప్రతిపక్ష నాయకులను జైలుకు పంపినంత మాత్రాన కాంగ్రెస్ పోరాటాలను ఆపలేరని స్పష్టం చేశారు. విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దేశ ప్రజలు, యువత తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వీర్లపల్లి శంకర్, అంబర్ పేట్ ఇంచార్జీ డాక్టర్ సి రోహిన్ రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ , ఎన్ఎస్ యుఐ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# మరికల్ ఎం పి ఓ, ఏం. పావని కి ఘన సన్మానం :

**ఎంపీడీవో గా పదోన్నతి, ఘనంగా వీడ్కోలు సత్కార సమావేశం :**

**(అక్షర కలం,) నారాయణపేట జిల్లా రిపోర్టర్,( జులై 22)**



నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద మరికల్ ఎంపీడీవో పృథ్వీరాజ్, మరికల్ మండల వివిధ గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో మరికల్ మండల ఎంపీఓగా విధులు నిర్వహించిన ఎం పావని కి ఎంపీడీవో గా ప్రమోషన్ పై వెళుతున్న సందర్భంగా వీడ్కోలు సత్కార సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మరికల్ మండల ఎంపీడీవో పృథ్వీరాజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలలో పదోన్నతులు పొంది ఒక మండలం నుండి మరో మండలానికి బదిలీపై వెళ్లడం ప్రభుత్వ ఉద్యోగులకు సహజమే, కానీ ఆ మండలంలో పనిచేసిన సమయంలో నిర్వహించినటువంటి అభివృద్ధి పనులను గుర్తు చేసుకుంటూ అందరితో కలిసి మెలిసి ఉండే విధంగా తమ విధులను నిర్వహించారని వారు అన్నారు . అనంతరం వారి అధ్వర్యంలో ఎం పీ ఓ పావని కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మరికల్ మండల పరిధిలోని గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో శాలువాలతో పూలమాలలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామ కార్యదర్శులు ఆమెకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, మరికల్ ఎంఈఓ మీర్జా కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి....

**మెదక్ /కొల్చారం జూలై 22(అక్షర కలం):-**

మత్తు పదార్థాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డివి డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, తో కలిసి జిల్లా కలెక్టర్ మత్తు పదార్థాల నియంత్రణపై ఎక్సైజ్, పోలీసు, వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీ, రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు.అలాగే పాఠశాలల వద్ద వంద మీటర్ల లోపు పాన్ షాప్ లు,ఎలాంటి గుట్కా లాంటి అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్, రెవెన్యూ, వైద్య శాఖల అధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహించి, మత్తు పదార్థాలు, పొగాకు విక్రయాలను నిరోధించాలన్నారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా కోప్టా యాక్ట్ కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మత్తు పదార్థాల వినియోగ బాధితుల వల్ల సమాజానికి ముప్పు వాటిల్లే ప్రమాదముందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మత్తు పదార్థాల నివారణకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా చేసిన కలిగివున్న కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.ఈ సమీక్ష సమావేశంలో, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎంహెచ్ఓ గణేష్ వర్ , జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, డీఎస్పీలు మెదక్ ప్రసన్నకుమార్, , ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఉరుముతున్న యుద్ధమేఘాలు !

**పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకోవడంతో ప్రపంచదేశాలు దిక్కుతోచని స్థితికి చేరాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కూడా మళ్లీ తీవ్రస్థాయికి చేరింది. నియంతల కారణంగా ప్రపంచానికి శాంతి లేకుండా పోతోంది. వాళ్లు,వాళ్లు కొట్టుకు చస్తున్నా ఫర్వాలేదు..ఇందులో మిగతా దేశాలు తల్లడిల్లి పోతున్నాయి. ముఖ్యంగా అమెరికా మళ్లీ ఇరాన్‌పై భీకరదాడులుకు దిగుతోంది. ట్రంప్‌ను అంతమొందిస్తాం అంటూ ఇరాన్‌లో పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. అలాగే ప్రపంచంలోని అమెరికన్లు జాగ్రత్తగా ఉండాలంటూ అమెరికా ప్రజలకు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చనుందన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో చమురు సమస్యలు మళ్లీ మొదటికి అన్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌ను సర్వనాశనం చేసే వరకు వదలనని ట్రంప్ భీష్మించుకున్నారు. ఇప్పుడు ఇజ్రాయిల్ వెనక్కి తగ్గగా అమెరికానే యుద్ధాన్ని ఎగదోస్తోంది. మరోవైపు అమెరికా భూతల దాడికి దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు.**

ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా గట్టిగా బదులిస్తామని స్పష్టం చేసింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ మాట్లాడుతూ అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందం స్పష్టంగా ఉంది. అందులో ఎలాంటి సందిగ్ధత లేదు. ఒప్పందం చిన్నదే అయినా మొత్తం 14 క్లాజ్‌లు ఉన్నాయి. హార్మూజ్ జలసంధి భవిష్యత్ నిర్వహణ బాధ్యత ఇరాన్‌కే చెందుతుంది. ఈ అంశాన్ని ఒమన్‌తో పాటు ప్రాంతీయ దేశాలతో చర్చిస్తూ ముందుకు తీసుకెళ్తాం. ఒప్పందంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నందున, వాటిని ఉల్లంఘించడానికి అమెరికాకు ఎలాంటి అవకాశం లేదని తెలిపారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై సైనిక చర్యలు విస్తరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే సైనిక సామర్థ్యం అమెరికాకు ఉన్నప్పటికీ.. దాన్ని ఎక్కువ రోజులు అధీనంలో ఉంచుకోవడం అంత సులభం కాదని భద్రతా నిపుణులు చెబుతున్నారు. ఒక వేళ ఆక్రమణకు దిగితే ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. బుషెహర్ ప్రావిన్స్ తీరానికి 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖర్గ్ ద్వీపం ఇరాన్ చమురు ఎగుమతులకు ప్రధాన కేంద్రం. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం దాదాపు ఐదు నెలలు కావస్తోంది. అయినా అగ్గి చల్లారడం లేదు. ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ట్రంప్ మళ్లీమళ్లీ దాడులకు తెగిస్తున్నారు. తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండ బోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ గతంలోనే స్పష్టం చేశారు.శాంతి ఒప్పందానికి చిల్లు పెట్టారని, ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి చర్చలు జరగడం లేదు. ఇకపై మంచివాడిగా ఉండను అని గతంలో ట్రంప్ చేసిన హెచ్చరికలు తాజా పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న సున్ని తమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచదేశాలు కూడా పెద్దగా స్పందించడం లేదు. ఏ దేశం కూడా ఈ సుదీర్ఘ యుద్ధానికి అడ్డుపడడం లేదు. ఇరాన్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. అయితే ఇరాన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాడోపేడో తేల్చుకునేదాకా వదిలేది లేదని హెచ్చరికలు చేస్తోంది. అలాగే అమెరికా స్థావరాలపై భీకర దాడులు చేస్తోంది. ఈక్రమంలో ఈ యుద్ధం ఇప్పట్లో ముస్తుందని అనుకోవడానికి లేదు. ప్రపంచదేశాలు ఏకమైతే తప్ప యుద్ధ పరిస్థితులను అదుపు చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది.



# పీఎం శ్రీ పథకం ప్రభుత్వ పాఠశాలకు వరం...

## నాణ్యమైన విద్యే పీఎం శ్రీ లక్ష్యం డికె.స్నిగ్ధ రెడ్డి

**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**




ఈ రోజు గద్వాల పట్టణంలోని ఇండోర్ స్టేడియం దగ్గర ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ కింద ఎంపికైన పాఠశాలను పరిశీలించిన బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి ఈ సందర్భంగా డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ.పీఎం శ్రీ ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ పథకం ప్రభుత్వ పాఠశాలలకు వరం లాంటిదని డికె. స్నిగ్ధరెడ్డి అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టింది. 2022లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాలతో పథకాన్ని రూపొందించారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు గ్రంథాలయాలు ,ప్రయోగశాలలు ఏర్పాటు అధునాతన మరుగుదొడ్ల నిర్మాణంస్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, డిజిటల్ బోధన సౌకర్యాలుఆధునిక సైన్స్, గణితం, కంప్యూటర్ ల్యాబ్‌లుగ్రంథాలయం లైబ్రరీ అభివృద్ధి పరిశుభ్రమైన తాగునీరు,నైపుణ్యాభివృద్ధి వెల్‌నెస్ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.. ప్రతి ఒక్కరు చదువుకుంటేనే ఆ కుటుంబం ఆర్థికంగా ఎదుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ,మహిళ మోర్చా అధ్యక్షుడు సమత గౌడ్,కౌన్సిలర్ శాలన్న,బిజెపి సీనియర్ నాయకుడు నర్సన్ దొడ్డి కృష్ణ రెడ్డి ,రిటైర్డ్ ఉపాధ్యాయులు పరమేశ్వర రెడ్డి ,వీర వసంత రాయుడు, రామన్ గౌడ్, వెంకటేష్, రాజాచారి తదితరులు ఉన్నారు...

## జీరో యాక్సిడెంట్ జోన్ గా మెదక్ .. కలెక్టర్....

**- వేగ నియంత్రికలు, ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి...**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....**

**మెదక్/ కొల్చారం జూలై 22( అక్షర కలం):-**

జీరో యాక్సిడెంట్ జోన్ గా మెదక్ తయారు కావాలని, దీనికిగాను అధికారుల సమన్వయం ప్రత్యేక శ్రద్ధ అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్ అండ్ బి ఈఈ శంకర్,ఆర్ అండ్ బి , పోలీస్ ,నేషనల్ హైవే తో కలిసి జిల్లా కలెక్టర్ రహదారి భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ ను జీరో యాక్సిడెంట్ జోన్ గా తీర్చిదిద్దాలని ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా రోడ్డు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.జాతీయ రహదారులపై భద్రతా చర్యలు, ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యం అని చెప్పారు ప్రజల ప్రాణ రక్షణ ధ్యేయంగా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని జాతీయ రహదారులపై రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను నివారించడం కోసం అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నేషనల్ హైవేస్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను పార్క్ చేయడం, పెట్రోలింగ్




వాహనాల ద్వారా విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం, నేషనల్ హైవేస్ లలో అక్రమంగా స్థలాలను ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు గానీ, ఫ్లెక్సీలు వేయడం గానీ చేసినట్లయితే నోటీసులు జారీ చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవేస్ ల వద్ద పెట్రోల్ బంకులకు గాని, షాపులకు గాని లైసెన్సులు జారీ చేయు విషయంలో నిబంధనలను పాటించాలన్నారు. నేషనల్ హైవే టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, ప్రమాదాల నివారణకు అవసరమైన శాశ్వత చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతా ప్రమాణాల్లో భాగంగా బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు, లైటింగ్, బారికేడ్లు, రేడియం స్టిక్కర్స్, స్పీడ్ కంట్రోలింగ్ సంబంధిత విషయాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వద్ద భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.అదే విధంగా వడియారం ప్రాంతంలో రహదారి భద్రతకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రామాయంపేట జంక్షన్లో రోడ్డు భద్రతపై ప్రత్యేక నిబంధనలతో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు ప్రజలు సాఫీగా ప్రయాణం సాఫీగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఐ ఆర్ సి (ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ ) నిబంధనల ప్రకారం, జిల్లాలోని అన్ని పాఠశాలల సమీపంలో వేగ నియంత్రికలు, హెచ్చరిక బోర్డులు, అవసరమైన రోడ్డు భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ, పాదచారుల భద్రత, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు.జిల్లాలోని జాతీయ రహదారి- పరిధిలో నిర్వహించిన సంయుక్త తనిఖీలో రహదారి వెంట రోడ్డు భద్రతా సూచికలు (సిగ్నజెస్ ), పేవ్‌మెంట్ మార్కింగ్స్, డిలినేటర్లు, హజార్డ్ మార్కర్లు, మీడియన్ బ్యారియర్లు అందుబాటులో ఉన్నాయన్నారు.డబుల్ ఆర్మ్ స్ట్రీట్ లైటింగ్, అదనపు రోడ్ స్టడ్స్, రంబుల్ స్ట్రిప్స్, పేవ్‌మెంట్ మార్కింగ్స్, ఇతర రహదారి భద్రతా మెరుగుదల పనులు ఇప్పటికే పలు గుర్తించిన ప్రాంతాల్లో పురోగతిలో ఉన్నాయని వివరించారు.ఈ చర్యల ద్వారా ఎన్‌హెచ్-163 మార్గంలో ప్రయాణించే ప్రజలకు మరింత సురక్షితమైన ప్రయాణ వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.
"రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో అమలు చేస్తున్నాం" అని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఆర్ బీ ఈఈ శంకర్ నేషనల్ హైవేస్ అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పర్యాటక అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి.....- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

**మెదక్/ కొల్చారం జూలై 22(అక్షర కలం):-**



మెదక్ జిల్లా పర్యాటక అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్లోని కలెక్టర్ ఛాంబర్ లో గత ఐదు రోజుల నుంచి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యటించిన పర్యాటక కన్సల్టెంట్ శవంతి గుప్త, భువన్, జిల్లా పర్యాటకశాఖ అధికారి రమేష్, ఈ డి యం సందీప్ తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ఐదు రోజులుగా మెదక్ జిల్లా వ్యాప్తంగా నర్సాపూర్ అర్బన్ పార్క్, మెదక్ ఖిల్లా, మెట్ల బావి, బార కమాన్, పోచారం, వేల్పుగొండ తుంబురేశ్వర ఆలయం, చందంపేట, పాపన్నపేట కోటలు, కోముటూరు మజీద్, లను పరిశీలించి, వారి అనుభవాలను పర్యాటకశాఖ కన్సల్టెంట్ శవంతి గుప్త,భవన్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ , జిల్లా అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను వారసత్వ, ఆధ్యాత్మిక, పర్యావరణ, ప్రదేశాలుగా విభజించి జిల్లా పర్యాటక అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వానికి. నివేదించాలన్నారు.నివేదికలు సిద్ధం చేయాలని, అధికారులను ఆదేశించారు. జిల్లాలో అందరి సహకారంతో టూరిస్ట్ హబ్ గా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ సమగ్ర సర్వేను పరిశీలించిన...- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్.....

**మెదక్/ కొల్చారం జూలై 22(అక్షర కలం):-**



మండల కేంద్రమైన కొల్చారంలో, చిన్న ఘనాపూర్ గ్రామాలలో బుధవారం గ్రామపంచాయతీ (ఎస్ ఐ ఆర్) ఓటర్ సమగ్ర సర్వే పై ఓటర్ డిజిల్యేషన్ ఎలా జరుగుతుందని విషయాన్ని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఆదేశాల మేరకు నేడు పర్యవేక్షించడం జరిగిందని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ తెలిపారు. అలాగే మండలంలోని బిఎల్ఏ సూపర్వైజర్లకి రోజువారి నివేదిక ఏ విధంగా సమర్పించాలని దానిపై వారికి దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, చిన్నగాపూర్ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ గంగసాని మహేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ ప్రవీణ్ రెడ్డి, చిన్న ఘనాపూర్ ఉప సర్పంచ్ నర్సింలు, రమేష్, నాగరాజు, బిఎల్వోలు అశోక్ , శ్రావణ్ , ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై దాడి అప్రజాస్వామికం.

**సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్,ఆత్మ కమిటీ అధ్యక్షుడు పూజల గోపికృష్ణ**

**అక్షర కలం సిద్ధిపేట జూలై 22:**

నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ వ్యవహారంపై నిలదీసినందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై మోడీ ప్రభుత్వం దాడి చేయడం అప్రజాస్వామికం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్,పూజల గోపికృష్ణ మండిపడ్డారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకట్ స్వామి సిద్దిపేట నియోజకవర్గ హరికృష్ణ ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఢిల్లీలో నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూన్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం. విపక్ష నేత రాహుల్ గాంధీ విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ మోదీ ఇంటి దగ్గర ధర్నా చేయడంతో ఆయనను దాడి చేసి గాయపరిచినందుకు నిరసనగా సిద్దిపేట పట్టణంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో నాయకులు విద్యార్థులు విక్టరీ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ పూజల గోపికృష్ణ మాట్లాడుతూ ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం దారుణం అని అన్నారు. విషయం తెలుసుకున్న రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అరెస్ట్ చేయడం బాధాకరం అని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల చేత జులుం ప్రదర్శించడం సరికాదు అని అన్నారు. ఈ చేష్టలతో బిజెపికి కేంద్రంలో గద్దె దిగే రోజులు దగ్గరపడ్డాయి జాగ్రత్త అని హెచ్చరించారు. నీట్ పరీక్షపత్రాలు అమ్ముకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడం విద్యార్థుల తప్ప అని ప్రశ్నించారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ అవుతున్నాయి అని అన్నారు. నీట్ పరీక్ష పత్రాలను లీకేజీపై నైతిక భాధ్యత వహించి కేంద్ర బీబీఎం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. ఎన్నోసార్లు నీట్ పరీక్ష పత్రం లీకేజీ అయినా ఇప్పటివరకు నీట్ పరీక్ష పత్రాల లీకేజీపై ప్రధాని మోదీ మాట్లాడకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. విద్యార్థులపై దాడితో బిజెపికి మోదీ ప్రభుత్వానికి గడ్డు కాలం మొదలైంది అని అన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు అని అధికారం ఉంది అని దుర్వినియోగం చేస్తూ ప్రజలు విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సరికాదు అని అన్నారు. దేశంలో రోజురోజుకు లా అండ్ ఆర్డర్ వ్యవస్థ దెబ్బతింటున్నది అని విపక్ష నేత రాహుల్ గాంధీ గారికి రక్షణ లేకుండా పోయింది అని అన్నారు.వచ్చే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ రావడం ఖాయం అని అన్నారు. ప్రజలు ఇచ్చే తీర్పుతో మోదీకి చెంపపెట్టులాగా ఉండాలి అని అన్నారు. దేశ ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే విద్యార్థులపై దాడి చేసిన మోదీ పాపం ఊరికే పోదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, ఖలీముద్దీన్, దాస అంజయ్య, గంప మహేందర్, మార్కా సతీష్, రాజ్ బహదూర్ రెడ్డి, మీసం నాగరాజ్ ,ఎల్లా శ్రీనివాస్ రెడ్డి, షాబుద్దీన్, మెరుగు రాజు, సంతోషి, రైసుద్దీన్, వాహబ్ ,గయాస్, హర్షద్, దస్తగీర్, వంశీ,బొమ్మల ప్రవీణ్, ప్రభాకర్, విజయ్, ఆతిఫ్, సుధీర్, దేశెట్టి నరేష్, పవన్, రియాజ్ ,కర్ణాకర్, బిక్షపతి తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# రోహిత్ రిటైర్ ప్రచారంలో నిజం లేదు

తొలి రెండు వన్డేల్లో రోహిత్ శర్మ విఫలం అయ్యాడు. దాంతో అతడి రిటైర్మెంట్‌పై వార్తలు జోరుగా వచ్చాయి. మూడో వన్డే చివరిదంటూ కూడా వార్తలు వచ్చాయి. ఇప్పటికే బీసీసీఐ పెద్దలతో రోహిత్ శర్మ సమావేశం అయినట్లు.. వన్డే ప్రపంచకప్ 2027 ప్రణాళికల్లో రోహిత్ శర్మ లేనట్లుగా వార్తలు వచ్చాయి. ఇదే విషయాన్ని రోహిత్ శర్మకు బీసీసీఐ తెలిపినట్లు.. మూడో వన్డే అనంతరం రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వీటిపై బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలకబోతున్నాడంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై భారత క్రికెట్ నియంత్రణ మండలి స్పష్టత ఇచ్చింది. ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరగనున్న మూడో వన్డే మ్యాచ్ తర్వాత రోహిత్ రిటైర్ అవుతాడంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. మీడియాలో వస్తున్నవన్నీ కేవలం అవాస్తవాలని ఆయన కొట్టిపారేశారు. రోహిత్ శర్మ భవిష్యత్తు గురించి జరుగుతున్న చర్చలపై దేవజిత్ సైకియా పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "ఆదివారం లార్డ్స్‌లో జరిగే మ్యాచ్ రోహిత్ కెరీర్‌లో చివరి మ్యాచ్ కాదు. జట్టు మేనేజ్‌మెంట్ కూడా ఆ దిశగా ఎలాంటి చర్చలు జరపలేదు. రోహిత్ భారత్ తరపున వన్డేల్లో కొనసాగుతాడు. రాబోయే సిరీస్‌లకు కూడా అతడు అందుబాటులో ఉంటాడు" అని తెలిపారు. వన్డే జట్టులో రోహిత్ రెగ్యులర్ సభ్యుడని, సోషల్ మీడియాలో వచ్చే ఊహాగానాలను అభిమానులు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జట్టు ప్రణాళికల్లో ఉన్నంత కాలం రోహిత్ సేవలు టీమిండియాకు అందుతాయని స్పష్టం చేశారు. మరోవైపు, రోహిత్ శర్మ భవిష్యత్తుకు సంబంధించిన అంతర్గత సమాచారం మీడియాకు లీక్ కావడంపై బీసీసీఐ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ జట్టుకు సంబంధించిన విషయాలపై మీడియాతో సంభాషించవద్దని బోర్డు సెలక్టర్లకు గట్టిగా సూచించింది. ఇప్పటికే టెస్టులు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. 2027 వన్డే ప్రపంచ కప్ గెలవడమే తన తదుపరి లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇప్పటికే కెప్టెన్‌గా టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలను అందించిన రోహిత్, ఆటగాడిగా వన్డే ప్రపంచ కప్‌ను కూడా ముద్దాడాలని చూస్తున్నాడు. అయితే, 40 ఏళ్లకు చేరువవుతున్న రోహిత్ శర్మ స్థానంలో, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను వన్డే జట్టులో సిద్ధం చేయాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ భావిస్తున్నట్లు ప్రచారం సాగింది. దీనికి తోడు గత రెండు వన్డే మ్యాచ్‌ల్లో రోహిత్ పెద్దగా రాణించకపోవడంతో, గంభీర్–రోహిత్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, అందుకే లార్డ్స్ వన్డే తర్వాత రోహిత్ వీడ్కోలు పలుకుతాడని ఊహాగానాలు జోరందుకున్నాయి. ప్రస్తుతానికి బీసీసీఐ ఇచ్చిన వివరణతో రోహిత్ భవిష్యత్తుపై అభిమానుల్లో ఉన్న అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి.



# జపాన్ ఓపెన్‌లో చరిత్ర సృష్టించిన పీవీ సింధు

భారత బ్యాడ్మింటన్ స్టార్, తెలుగు తేజం పీవీ సింధు జపాన్ ఓపెన్ సూపర్–750 టోర్నీలో చరిత్ర సృష్టించింది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ చరిత్రలో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళా షట్లర్‌గా సింధు అరుదైన ఘనత సాధించింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో చైనాకు చెందిన మాజీ ఒలింపిక్ ఛాంపియన్ చెన్ యుఫీయ్‌ను ఓడించి సింధు ఫైనల్‌లో అడుగుపెట్టింది. రెండేళ్ల తర్వాత బీడబ్ల్యూఎఫ్ టూర్ ఫైనల్‌కు చేరడం కూడా సింధుకు ఇదే తొలిసారి కావడం విశేషం. సెమీఫైనల్లో సింధు ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. తొలి గేమ్‌లో చెన్ యుఫీయ్ నుంచి గట్టి పోటీ ఎదురైనా కీలక సమయంలో అద్భుత ఆటతో 21–19 తేడాతో గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో కూడా ఆధిపత్యం కొనసాగించిన సింధు 15–10 ఆధిక్యంలో ఉండగా యుఫీయ్ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో ఇబ్బంది పడింది. చివరకు ఆమె రిటైర్డ్ హర్ట్‌గా మ్యాచ్ నుంచి తప్పుకోవడంతో సింధు విజేతగా నిలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఈ విజయంతో సింధు మరో ముఖ్యమైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. చెన్ యుఫీయ్‌పై ఆమె చివరిసారి 2019లో విజయం సాధించింది. ఆ తర్వాత వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇప్పుడు జపాన్ ఓపెన్ సెమీస్‌లో గెలిచి ఆ పరాజయాల పరంపరకు తెరదించింది. దాదాపు ఏడేళ్ల తర్వాత యుఫీయ్‌పై మరోసారి విజయం నమోదు చేయడం సింధుకు ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది. మ్యాచ్ ప్రారంభంలో యుఫీయ్ కొంత ఆధిక్యం సాధించినా సింధు వెంటనే పుంజుకుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# ఓటిటిలోకి బాలన్..ది బాయ్

'మంజుమ్మల్ బాయ్స్' చిత్రంతో మలయాళంతో పాటు తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు చిదంబరం. ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బాలన్ – ది బాయ్'. చందు సలీమ్ కుమార్, టొవినో థామస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జులై 31 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులోకి రానుంది. హత్య కేసులో జైలుకు వెళ్లిన మహిళ అక్కడ ఓ అబ్బాయికి జన్మనిస్తుంది.




# నాని ప్యారడైజ్‌కు భారీ డిమాండ్

నాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో భారీ రికార్డ్స్ సృష్టిస్తుంది. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం.. 'ది ప్యారడైజ్' నైజాం థియేట్రికల్ హక్కులను మైత్రీ డిస్ట్రిబ్యూటర్స్ రూ.37 కోట్లకు సొంతం చేసుకుంది. నాని కెరీర్‌లో ఇప్పటివరకు ఏ చిత్రానికీ ఈ స్థాయిలో నైజాం బిజినెస్ జరగకపోవడంతో ఇది రికార్డు డీల్‌గా నిలిచింది. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# మరోమారు వార్తల్లో నటి నమిత

ఒకప్పుడు టాలీవుడ్, కోలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించిన నమిత ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటూ కుటుంబ జీవితంలో బిజీగా గడుపుతున్న ఆమె.. తాజాగా తన ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఒకప్పుడు బొద్దుగా కనిపించిన నమిత.. ఇప్పుడు పూర్తిగా స్లిమ్‌గా మారి అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నారు. జిమ్‌లో కఠినంగా వర్కౌట్స్ చేస్తున్న వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. మీ మనసు ఏదైతే నమ్ముతుందో.. మీ శరీరం దానినే అనుసరిస్తుంది అనే సందేశాన్ని కూడా ఆ వీడియోకు జత చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో అభిమానులు, నెటిజన్లు వరుసగా కామెంట్లు చేస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# చిట్యాల సెంటర్‌లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**అక్షర కలం : చిట్యాల**

పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని, అలాగే విద్యార్థులపై పోలీసులతో దాడి చేయించడాన్ని నిరసిస్తూ చిట్యాల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. చిట్యాల కనకదుర్గ సెంటర్లో కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ?ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పోకల దేవదాస్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ నియంతృత్వంగా వ్యవహరిస్తోంది. ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కేందుకు అక్రమ అరెస్టులకు పాల్పడుతోంది అన్నారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై పోలీసులతో లాఠీఛార్జ్ చేయించడం అత్యంత దారుణం అని ?కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రతిపక్ష నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, విద్యార్థులపై అణచివేత చర్యలను స్వస్తి పలకాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దులపురి కృష్ణ, మున్సిపల్ చైర్మన్ పందిరి గీత, కౌన్సిలర్లు దశపాక లత , జేరిపోతుల సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు, బెల్లి సత్తయ్య, ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరణంలోనూ మహాదానం.. ఏడుగురికి పునర్జన్మ

**అక్షరకలం బీబీనగర్**



రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన ఓ వ్యక్తి అవయవాలను దానం చేసి, ఏడుగురి జీవితాల్లో వెలుగులు నింపింది ఆయన కుటుంబం. పుట్టెడు దుఃఖంలోనూ ఆ భార్య తీసుకున్న నిర్ణయం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ?ప్రకాశం జిల్లాకు చెందిన గుంజి శ్రీను ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. భర్త ఇక తిరిగిరాడనే చేదు నిజం తెలిసినా, ఆ ఘోర దుఃఖాన్ని దిగమింగుకుని ఆయన భార్య శ్రావణి అవయవదానానికి ముందుకు వచ్చారు. ?శ్రీను శరీరం నుండి గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, రెండు కిడ్నీలు, రెండు కార్నియాలను (కళ్ళు) సేకరించిన వైద్యులు.. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఏడుగురు బాధితులకు వాటిని అమర్చారు. కంటిపాపలా చూసుకునే భర్తను కోల్పోయినా, తోటివారి ప్రాణాలు నిలబెట్టాలనే శ్రావణి ఉదారతపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# చందంపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**అక్షరకలం దేవరకొండ**



వార్షిక తనిఖీల్లో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ బుధవారం చందంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, సీసీటీఎన్ఎస్ నమోదులు, కేస్ డైరీలు, ఆయుధాలు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ... బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించి న్యాయం చేయాలని, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అందించాలని ఆదేశించారు. గ్రామాలు, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల సంఖ్యను పెంచాలని, రాత్రి గస్తీని పటిష్టం చేయాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ రావు, సీఐలు నాగరాజు, శ్రీను నాయక్, బిసన్న, ఎస్ఐ లోకేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్గీకరణ, రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం -- మాల సంఘాల జేఏసీ డిమాండ్

**అక్షరకలం నల్గొండ**

నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జాతీయ మాలమానాడు అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఆధ్వర్యంలో చేపట్టిన "రిలే నిరాహార దీక్షలకు" తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్, గ్రేటర్ హైదరాబాద్ జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న) మద్దతు తెలిపారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన వర్గీకరణ చట్టం, రోస్టర్ విధానం వల్ల మాల సామాజికవర్గానికి చెందిన విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన 16 నెలల్లో విడుదల చేసిన 14 నోటిఫికేషన్లలో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. వర్గీకరణ



సమయములో ప్రజాప్రతినిధులు మౌనం వహించడం వల్లే ఈ అన్యాయం జరిగిందని విమర్శించారు. మాల జాతి ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీలోని మాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెంటనే రాజీనామా చేసి ప్రజా ఉద్యమంలో కలవాలని డిమాండ్ చేశారు.?హక్కుల సాధన కోసం అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని, మాల ప్రజా, విద్యార్థి, ఉద్యోగ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు మాదాసు రాహుల్ రావు, ఓయూ ఏఎంఎస్ఏ అధ్యక్షుడు నామ సైదులు, భానుతేజ పాల్గొన్నారు.

# సందీప్ మరణం బాధాకరం -ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**అక్షరకలం, చౌటుప్పల్**



మోత్కూరు మండలం దత్తప్ప గూడెంలో ఇటీవల ప్రమాదంలో మరణించిన మాజీ ఎంపిటిసి ఎలుగు యాదయ్య పార్వతమ్మ ల కుమారుడు సందీప్ నివాసానికి చేరుకుని సందీప్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి యాదయ్య పార్వతమ్మ దంపతులను ఓదార్చిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.యాదయ్య దంపతులను ఓదారుస్తూ కన్నీరు పెట్టుకున్న రాజగోపాల్ రెడ్డి.నల్గొండ జిల్లా ఎమ్మెల్సీగా పనిచేసిన కాలం నుండి నాకు యాదయ్య పరిచయం.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా నా అభిమానిగా సుపరిచితుడు.అప్పుడు అధికార పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడినప్పుడు ఎదు రొడ్డి నిలబడ్డాడు.సందీప్ చాలా మంచి వ్యక్తి.సందీప్ ప్రమాదంలో చనిపోవడం దురదృష్టకరం.ప్రమాదం జరిగిన మరుక్షణం నుంచే సందీప్ ని బతికించడానికి తీవ్ర ప్రయత్నం చేశాము.సందీప్ మృతి నా కుటుంబ సభ్యుడు కోల్పోయినంత బాధ కలిగించింది.గతంలో కూతురు చనిపోవడం ఇప్పుడు కుమారుడు చనిపోవడం చాలా బాధాకరం.ఆ దంపతుల బాధ వర్ణనాతీతం ఎవరు తీర్చలేనిది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవులకు "ఐకాన్" హాస్పిటల్ శిక్షణ

## ప్రాణదాత 'సిపిఆర్' .. ప్రతీ ఆసుపత్రి సిబ్బందికి అవసరం

## ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి ప్రత్యక్ష శిక్షణ

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**





గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో విలువైన ప్రాణాలను కాపాడే సిపిఆర్ విధానంపై నల్గొండలోని ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ ) నల్గొండ బ్రాంచ్, కార్డియోలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ( సిఎస్ఐ) సంయుక్త ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు చెందిన 200 మందికి పైగా నర్సులు, టెక్నీషియన్లు, పారామెడికల్ సిబ్బంది ఈ శిక్షణలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

### తొలి 4-6 నిమిషాలు అత్యంత కీలకం...

కార్యక్రమంలో ఐకాన్ హాస్పిటల్ సీనియర్ వైద్యులు డా. రవిశంకర్ కన్నా, డా. సాయి మౌనిక చెరుకూరి, డా. సాయి లావణ్య కడిమి, డా. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ, గుండె ఆగిపోయిన వెంటనే మొదటి 4 నుండి 6 నిమిషాల్లో సిపిఆర్ ఇవ్వడం ద్వారా మెదడు దెబ్బతినకుండా రోగి ప్రాణాలను కాపాడవచ్చని స్పష్టం చేశారు. ప్రతీ ఆసుపత్రి సిబ్బందికి ఈ ప్రక్రియపై సంపూర్ణ అవగాహన ఉండటం తప్పనిసరి అని పేర్కొన్నారు.

### డమ్మీలపై ప్రత్యక్ష శిక్షణ..

ఐకాన్ హాస్పిటల్ ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ బృందం డమ్మీల సహాయంతో ఏఈడి పరికరాల వాడకంపై సిబ్బందికి ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. సిబ్బంది స్వయంగా ప్రాక్టీస్ చేయడమే కాకుండా పెద్దలు, పిల్లలకు ఇచ్చే సిపిఆర్ విధానాల్లో వ్యత్యాసాలు, సాధారణంగా జరిగే పొరపాట్లపై నిపుణులు సందేహాలను నివృత్తి చేశారు. ఆసుపత్రి సిబ్బంది సిపిఆర్ లో నైపుణ్యం కలిగి ఉంటే ప్రతీ నిమిషం ఒక ప్రాణాన్ని కాపాడినట్టే. నల్గొండ జిల్లాలోని ప్రతీ ఆసుపత్రికి ఈ శిక్షణ అందించడమే మా లక్ష్యమని డాక్టర్ రవి శంకర్ కన్నా, కార్డియాలజిస్ట్ (ఐకాన్ హాస్పిటల్ / సిఎస్ఐ ప్రతినిధి) పేర్కొన్నారు.

### చొరవను అభినందించిన ఐఎంఏ...

ఐకాన్ హాస్పిటల్ తీసుకున్న ఈ వినూత్న చొరవను ఐఎంఏ నల్గొండ అధ్యక్షులు డా. రమేష్ అభినందించారు. భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా మరిన్ని శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమం ముగింపులో శిక్షణ పూర్తి చేసుకున్న పారామెడికల్ సిబ్బందికి ఐఎంఏ, సీఎస్ఐ తరపున సిపిఆర్ శిక్షణ ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకాన్ హాస్పిటల్ వైద్య బృందం, ఐఎంఏ, సిఎస్ఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాలల ఉగ్రరూపం... నల్గొండలో కదంతొక్కిన సమరభేరి

## 22 రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలి.. ఎస్సీ వర్గీకరణ ఆపాలి

## మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నల్గొండ కలెక్టరేట్ ఎదుట మోగించిన సమరశంఖం

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కదంతొక్కిన మాల సమాజం

## దళిత ఐక్యతను దెబ్బతీస్తే సహించేది లేదు

## మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాలపల్లి రవి హెచ్చరిక

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల సామాజికవర్గానికి జరుగుతున్న తీవ్ర అన్యాయాన్ని అరికట్టాలని, ఇటీవల అమల్లోకి తెచ్చిన 22 రోస్టర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మాల సంఘాల ఐక్య వేదిక (జేఏసీ ) ఆధ్వర్యంలో బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలో భారీ రీలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరిగిన ఈ నిరసన మహాదీక్షతో కలెక్టరేట్ పరిసరాలు హోరెత్తాయి. ఉమ్మడి నల్గొండ (నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి) జిల్లా వ్యాప్తంగా నలుమూలల నుంచి మాల సామాజికవర్గ నాయకులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, మేధావులు శ్రేణులుగా తరలివచ్చి దీక్షా శిబిరానికి మద్దతు తెలపడంతో నిరసన ప్రాంగణం చైతన్యంతో ఉప్పొంగింది.

### వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం.... విభజన రాజకీయాలు చెల్లవు...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాలపల్లి రవి మాట్లాడుతూ... వర్గీకరణ పేరుతో దళితుల మధ్య విభజన గోడలు కట్టడం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దళిత ఐక్యతను దెబ్బతీయాలని చూస్తే మాల సమాజం ఊరుకోదు. రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఎస్సీ వర్గీకరణను పూర్తిగా కొట్టివేయాలి."

### 22 రోస్టర్ విధానం.. యువత భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు...

దీక్షా శిబిరంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ బేరా బాలకిషన్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్ ప్రసంగిస్తూ ప్రస్తుత రోస్టర్ విధానంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నూతనంగా తెచ్చిన 22 రోస్టర్ విధానం వల్ల విద్యా ప్రవేశాలు, ఉద్యోగ నియామకాల్లో మాల నిరుద్యోగ యువత దారుణంగా నష్టపోతోంది. అర్హత ఉన్నా అవకాశాలు దక్కకపోవడం కుట్రపూరితమే. వెంటనే ఈ లోపభూయిష్టమైన విధానాన్ని సవరించి, 1 నుండి 16 రోస్టర్ లో మాలలకు తగిన 2 స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం మాలల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోతే నల్గొండ జిల్లాను ఉద్యమ కేంద్రంగా మలచి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతాం. విద్యార్థులకు, నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకూ విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. సాయంత్రం దీక్షా సమయం ముగిసిన అనంతరం, జాతీయ అధ్యక్షుడు తాలపల్లి రవి, జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్ ల నాయకత్వంలోని ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ ను స్వయంగా కలిసి సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు.

### -వినతిపత్రంలోని ప్రధానాంశాలు...

22 రోస్టర్ విధానంలో లోపాలను సరిదిద్ది 1-16 రోస్టర్ పాయింట్లలో మాలలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి. రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమైన వర్గీకరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలి.? దళిత సామాజికవర్గాల మధ్య ఐక్యతను కాపాడేలా చర్యలు తీసుకోవాలి. మాలల ఆవేదనను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని వినతి పత్రం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే రాబోయే రోజుల్లో జిల్లాల వారీగా కలెక్టరేట్ల ముట్టడి, హైదరాబాద్ లో భారీ ఎత్తున ధర్నాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.?ఈ మహాదీక్షలో మాల మహానాడు గౌరవ అధ్యక్షుడు ఏ కుల రాజారావు, జిల్లా కార్యదర్శి వెన్నెమళ్ళ అనిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపల్లి లింగమయ్య, హంస అధ్యక్షుడు నామా సైదులు, నాయకులు రాహుల్, మాడుగుల శ్రీనివాస్, చిలుకూరి అభినవ్, వేణు బలరామ్, కట్ట మురళి, బాలకృష్ణ, బొగారి అనిల్, ఏకుల సురేష్, బోయిల్ల చంద్రమౌళి, బాల్ పల్లి సురేష్, వనపట్ల శోభ, అంగరాజు స్వప్నలత, పిడతల శ్రీనివాస్, మర్రి జోజి, కొదమ గుండ్ల నాగరాజు, సామ సైదులు, జక్క నాగరాజు, తాళ్ళపల్లి మీన్నయ్య, చింతపల్లి శేఖర్, భూతం అర్జున్, గాదరి మధు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి ప్రతినిధులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# డ్రోన్ టెక్నాలజీతో మహిళా సాధికారత..కలెక్టర్ చంద్రశేఖర్

### ఆపరేషన్‌తో పాటు డ్రోన్ల రిపేరింగ్‌లోనూ మహిళలు నైపుణ్యం సాధించాలన కలెక్టర్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

మహిళలు డ్రోన్ సాంకేతికతను అందిపుచ్చుకుని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగి విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా మారడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం టిటిడిసి లో డీఆర్‌డీఏ--సెర్ప్ ఆధ్వర్యంలో, సీఎస్ఆర్ నిధులతో మీరాయి శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న నీలగిరి జిల్లా మహిళా కిసాన్ డ్రోన్ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా డ్రోన్ ఆపరేటర్ శిక్షణ పొందుతున్న 50 మంది మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. మహిళలకు 10 రోజుల పాటు ఇస్తున్న డ్రోన్ శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ నైపుణ్యం సాధించాలని కోరారు. ఈ శిక్షణతో వ్యవసాయ రంగంలోనే కాకుండా ,వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చని తెలిపారు. డ్రోన్ సేవల ద్వారా ప్రతి ఎకరానికి సుమారు రూ.400 చొప్పున సేవా రుసుము లభించే అవకాశం ఉందని, జిల్లా వ్యాప్తంగా ఒకే విధమైన రేటు విధానాన్ని అమలు చేసుకుని రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. తమకు వచ్చే ఆదాయాన్ని అంచనా వేసుకుని అవసరమైన మేరకు మాత్రమే రుణాలు తీసుకోవాలని, మిగిలిన ఆదాయాన్ని పొదుపు చేసుకుంటూ ఆర్థికంగా బలపడాలని చెప్పారు. మహిళలు ఉద్యోగాల కై ఎదురుచూడకుండా తామే డ్రోన్ యూనిట్ల యజమానులుగా మారాలని, ప్రతి గ్రూపు వద్ద ఒక డ్రోన్ యూనిట్ ఉండేలా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. డ్రోన్ ఆపరేట్ చేయడం మాత్రమే కాకుండా డ్రోన్ మరమ్మతు, నిర్వహణలో కూడా పూర్తి అవగాహన పెంచుకుని మెకానిక్‌లుగా కూడా నైపుణ్యం సంపాదించాలని అన్నారు. దీంతో తమ డ్రోన్లను తామే మరమ్మతు చేసుకోవడం వల్ల నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, ఆదాయం పెరుగుతుందని చెప్పారు.





వ్యవసాయ రంగంలో పంటలపై ఎరువులు, పురుగుమందుల పిచికారీతో పాటు ,ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సర్వేలు, మ్యాపింగ్ తదితర రంగాల్లో కూడా డ్రోన్లకు విస్తృతంగా డిమాండ్ ఉందని తెలిపారు. అందువల్ల మహిళలు ఒకే సీజన్‌కే పరిమితం కాకుండా ఏడాది పొడవునా వివిధ రంగాల్లో డ్రోన్ సేవలు అందిస్తూ 360 రోజులు ఉపాధి పొందేలా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. డ్రోన్ సేవలను పూర్తిగా కమర్షియల్ దృక్పథంతో నిర్వహిస్తూ ప్రతి అవకాశాన్ని ఆదాయ వనరుగా మార్చుకోవాలని, రెండు పంటల సీజన్లలో వ్యవసాయ సేవలతో పాటు ,ఇతర రంగాల్లోనూ అవకాశాలను వినియోగించుకుని మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ మహిళల జీవితాల్లో ఆర్థిక స్వావలంబనకు నాంది పలుకుతుందని, డ్రోన్ టెక్నాలజీ ద్వారా గ్రామీణ మహిళలు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించుకుని కుటుంబాల అభివృద్ధితో పాటు ,జిల్లా అభివృద్ధిలోనూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. శిక్షణ పొందుతున్న ఆపరేటర్లు విజయలక్ష్మి మాట్లాడుతూ సొంతకాళ్ళపై నిలబడి ఎదగడానికి, అభివృద్ధిలోకి రావడానికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, మీరాయి సీఈవో విజయ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సతీష్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, ఎపిడి శ్రవణ్ కుమార్, శ్రీలేఖ, శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నెలకొల్పిన చోటే అంబేద్కర్ విగ్రహం ఉండాలి -- బట్టు రామచంద్రయ్య



**అక్షరకలం బిబినగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మధారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ, గ్రామంలో రవాణాకు ఎలాంటి ఇబ్బంది లేని ప్రదేశంలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, గ్రామసభలో మెజారిటీ ప్రజలు కూడా ఇందుకు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. ఎక్కడైతే భూమి పూజ చేశారో, అదే స్థలంలోనే అంబేద్కర్ విగ్రహాన్ని కొనసాగించాలని ఏకాభిప్రాయంతో డిమాండ్ చేశారు. విగ్రహ ఏర్పాటుకు అడ్డుపడటంతో పాటు ఏకపక్షంగా వ్యవహరించిన గ్రామ సర్పంచ్, కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# నీట్ లీకేజీపై కాంగ్రెస్ ఆగ్రహం

### నల్గొండలో నల్ల రిబ్బన్లతో నిరసన



**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు రాహుల్ గాంధీ అరెస్ట్‌ను ఖండిస్తూ, మోదీ ప్రభుత్వ "ఫాసిస్ట్" పాలనకు వ్యతిరేకంగా బుధవారం రామగిరిలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతలు నల్ల రిబ్బన్లు ధరించి శాంతియుత ధర్నా నిర్వహించారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పున్న కైలాష్ నేత మాట్లాడుతూ.. 25 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న పరీక్షల లీకేజీలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరపాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, రైతులు, యువత పక్షాన కాంగ్రెస్ ఎల్లప్పుడూ నిలబడుతుందని, 2029లో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తామని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లపల్లి పరమేష్, బోడ స్వామి, ముంతాజ్ అలీ, సిరాజ్ ఖాన్, గోపిశెట్టి రాంబాబు, కుకుడాల బాలకృష్ణ, ఏళ్ల రవీందర్ రెడ్డి, మేకల రాజేందర్ రెడ్డి, జడల చిన్న మల్లయ్య, చింత ధనుంజయ్, సురేష్ గౌడ్, వేముల గోపీనాథ్ తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోతలు లేకుండానే అన్నవాహిక వ్యాధికి చెక్

### యశోదా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

### నల్గొండ మహిళకు లభించిన ఉపశమనం

**అక్షరకలం నల్గొండ**

ఆహారం మింగడంలో ఇబ్బంది, తిన్న ఆహారం తిరిగి నోటికి రావడం, ఛాతీలో అసౌకర్యం, క్రమంగా బరువు తగ్గడం వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దని మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు సూచిస్తున్నారు. ఇవి అకాలేషియా కార్డియా అనే అరుదైన అన్నవాహిక వ్యాధికి సంకేతాలు కావచ్చని తెలిపారు. ఆధునిక గ్యాస్ట్రోఎంటరాలజీ సాంకేతికతలో భాగమైన పెర్-ఒరల్ ఎండోస్కోపిక్ మయోటమీ ద్వారా ఎటువంటి పెద్ద శస్త్రచికిత్స, బాహ్య కోతలు లేకుండానే ఈ సమస్యకుసమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యమవుతోందని వివరించారు. ఈ విషయాన్ని నిరూపించేలా నల్గొండకు చెందిన 52 ఏళ్ల మహిళకు ఇటీవల మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అత్యాధునిక




చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. కొంతకాలంగా ఆహారం మింగడంలో తీవ్ర ఇబ్బంది, తిన్న ఆహారం తిరిగి రావడం వంటి సమస్యలతో బాధపడుతున్న ఆమెకు నిర్వహించిన పరీక్షల్లో టైప్-2 అకాలేషియా కార్డియా ఉన్నట్లు గుర్తించారు. అనంతరం కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డా. కిషన్ నున్సావత్ నేతృత్వంలోని వైద్య బృందం నోటి ద్వారానే నిర్వహించే అత్యాధునిక ఎండోస్కోపిక్ విధానమైన పిఓఈఎం చికిత్సను విజయవంతంగా నిర్వహించింది. చికిత్స అనంతరం రోగి ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడి, ఆహారం మింగడంలో ఉన్న ఇబ్బందులు తొలగి మంచి ఆరోగ్యంతో కోలుకున్నారని వైద్యులు తెలిపారు. అకాలేషియా కార్డియాలో అన్నవాహిక దిగువ భాగంలోని కండరాలు సరిగా సడలకపోవడంతో ఆహారం కడుపులోకి వెళ్లకుండా అడ్డంకి ఏర్పడుతుందని డా. కిషన్ నున్సావత్ వివరించారు. గతంలో ఇలాంటి సమస్యలకు పెద్ద శస్త్రచికిత్స అవసరమయ్యేదని, ప్రస్తుతం పిఓఈఎం సాంకేతికతతో ఎటువంటి బాహ్య కోతలు లేకుండానే అత్యల్ప జోక్యంతో చికిత్స అందించగలుగుతున్నామని తెలిపారు. ఈ విధానం ద్వారా రోగులకు తక్కువ నొప్పి, త్వరగా కోలుకోవడం, ఆసుపత్రిలో తక్కువ రోజులు ఉండాల్సి రావడం, దీర్ఘకాలికంగా మెరుగైన ఫలితాలు లభిస్తున్నాయని చెప్పారు. ఆహారం మింగడంలో ఇబ్బంది, తిన్న ఆహారం తిరిగి రావడం, కారణం లేకుండా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గ్యాస్ట్రోఎంటరాలజిస్టును సంప్రదించాలని సూచించారు. అత్యాధునిక థెరప్యూటిక్ ఎండోస్కోపీ, ఆధునిక గ్యాస్ట్రోఎంటరాలజీ సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణులతో అన్నవాహిక, జీర్ణాశయం, కాలేయం, క్లోమం, పేగులకు సంబంధించిన క్లిష్టమైన వ్యాధులకు ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నామని మలక్పేట్ యశోదా హాస్పిటల్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

# వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో పోచమ్మ కు ప్రత్యేక పూజలు



**మందమర్రి, జూలై 22 అక్షర కలం:**

పట్టణంలోని 2వ జోన్ 13వ వార్డు పరిధిలో ఉన్న పోచమ్మ ఆలయంలో వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ కు అభిషేకం, ఓడి బియ్యం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానిక ప్రజలు, వెలుగు సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు

**మందమర్రి, జూలై 22 అక్షర కలం:**



పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో ఉన్న దుర్గామాత ఆలయంలో వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారాహి దేవికి ప్రత్యేక పూజలు, అభిషేకం, కుంకుమార్చన, హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి దామోదర శాస్త్రి మాట్లాడుతూ, వారాహి దేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల మహిళలు సకల సౌభాగ్యాలతో వర్ధిల్లుతారని, అమ్మవారి అనుగ్రహంతో కుటుంబ సభ్యులంతా సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో జీవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నాగమణి శ్రీనివాస్ దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు.

# ఎవరి బాధ్యత వారు నెరవేర్చడమే నిజమైన దేశసేవ

### ఎంజియూ విసి ఖాజా అల్తాఫ్ హుస్సేన్

### ఘనంగా నాగార్జున ప్రభుత్వ కళాశాల మొదటి స్నాతకోత్సవం, వ్యవస్థాపక దినోత్సవం

### డిగ్రీతో ఆగకుండా ఉన్నత చదువులు చదవాలని విద్యార్థులకు పిలుపు

### ప్రతిభావంతులకు బంగారు పతకాల ప్రదానం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

యువత దేశ సేవకు పునరంకితం కావాలని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. బుధవారం స్థానిక ఎం ఎన్ ఆర్ కన్వెషన్ లో జరిగిన నాగార్జున ప్రభుత్వ కళాశాల మొదటి స్నాతకోత్సవం, వ్యవస్థాపక దినోత్సవం, బంగారు పతకాల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ కేవలం రాజకీయ నాయకులు చేసేదే దేశ సేవ కాదని ఎవరి బాధ్యత వారు నెరవేరిస్తే అదే దేశ సేవ అని అన్నారు. విద్యార్థులు నిరంతరం నేర్చుకునే వైఖరి కల్గి ఉండాలని అన్నారు. డిగ్రీతోనే చదువు ఆపకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇంకా పై చదువులు చదవాలని సూచించారు. ప్రతి విద్యార్థి స్కిల్ కల్గి ఉండాలని అన్నారు. విద్యార్థులను స్కిల్ రిసోర్సు పర్సన్లుగా తయారుచేయడానికే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని స్థాపించిందని అన్నారు. విద్యార్థులు ఏ రంగంలో రాణించినా ఆ ఘనత తల్లిదండ్రులకే దక్కుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ బంగారు పతకాలు పొందిన విద్యార్థులను అభినందించారు. నాగార్జున ప్రభుత్వ కళాశాల చరిత్రలో మొదటిసారి కన్వకేషన్ జరపడం గర్వకారణంగా ఉందని అన్నారు. విద్యార్థులు మంచి కెరీర్ ను ఎంచుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. కళాశాల భూగర్భశాస్త్రం విభాగ పూర్వ విద్యార్థి మందాడి నర్సిరెడ్డి జియాలాజీలో బంగారు పతకం కోసం రెండు లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం విద్యార్థులకు బంగారు పతకాలు, కన్వకేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ జి ఉపేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. పరంగి రవి కుమార్, డా. అంతటి శ్రీనివాసులు, పరీక్షల నియంత్రణాధికారి డా. డి. మునిస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ బి. నాగరాజు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస రాజు, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ డా. రాజారాం, ఎం ఎన్ ఆర్ కన్వెన్షన్ యజమాని మందడి నర్సిరెడ్డి, రామన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. రహత్ ఖానం, తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దశిడి శ్రీధర్, జంతుశాస్త్ర విభాగ అధ్యక్షులు డా. జ్యోత్స్న, స్టాటిస్టికల్ విభాగ అధ్యక్షులు డా. బొజ్జ అనిల్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ సుధాకర్, అధ్యాపకులు డా. అనిల్ అబ్రహం, మల్లేశం, కోటయ్య, వాసుదేవ్, వేణు, బంగారు పతకాల దాతలు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిఆలయఅభివృద్ధిపనులనుపరిశీలించిన. ఎమ్మెల్యే డాక్టర్,,తెల్లం.వెంకట్రావు,

అక్షర కలం / భద్రాచలం





భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిఆలయంలోకొనసాగుతున్నఅబి వృద్ధిపనులనుస్థానికఎమ్మెల్యేడాక్టర్.తెల్లం.వెంకట్రావు,పరిశీలించారు.ఈసందర్భంగా పనులపురోగతినిక్షుణ్ణంగాపరిశీలించినఎమ్మెల్యే,కాంట్రాక్టర్కుపలుసూచనలు,సలహాలుఅందిస్తూనాణ్యతకుఅత్యంతప్రాధాన్యంఇచ్చి,నిర్ణీతగడువులోపు పనులనుపూర్తిచేయాలనిఆదేశించారు. భక్తులకుఎలాంటిఇబ్బందులుకలగకుండాఅభివృద్ధిపనులనువేగవంతంగాపూర్తిచేయాలనిసూచించారు. ఈకార్యక్రమంలోఎమేజర్.గ్రామపంచాయతీసర్పంచ్.పూనెం.కృష్ణ,దేవస్థానంకార్యనిర్వాహణాధికారిదామోదర్,పార్టీనాయకులురత్నం.రవాకాంత్,భీమవరపు.వెంకటరెడ్డి,మామిడి. పుల్లారావు,నాగేశ్వరరావు,రాయల. శ్రీను,యూత్ కాంగ్రెస్ నాయకులు గాడి.విజయ్,మాచినేని.భాను, శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ ఇల్లందు బుగ్గ వాగు బ్రిడ్జిపై బైఠాయించిన ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య.

అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:-

లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ తక్షణమే రాజీనామ చేయాలని రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తూ ఇల్లందు బుగ్గ వాగు బ్రిడ్జి వద్ద బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య బైఠాయించారు. నీట్ పరీక్ష పత్రం లికేజ్ కారణంగా ప్రాణాలు పోగొట్టుకున్న విధ్యార్థుల పట్ల నైతిక భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ఎమ్మెల్యేకోరం కనకయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీటి పరీక్షకు లీకేజీ కారకుడు, ఎందరో యువత బలిదానాలకు కారణభూతుడైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ జంతర్ మంతర్ లో నిరసన వ్యక్తం చేస్తున్న దేశ యువత పై అక్రమ లాఠీచార్జ్ చేసి చేయడం బిజేపి రాచరిక పాలనకు నిదర్శనం అన్నారు. దేశ యువత కోసం ప్రధాన మంత్రి ఇంటి ధర్నా నిర్వహించిన లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని అక్రమ అరెస్ట్ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామన్నామని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య విమర్శించారు. పెట్టుబడి దారులకు కొమ్ము కాస్తూ, దేశ యువత భవిష్యత్తును గాలికి వదిలేసి అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దే దించాలన్నారు.

దేశ యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ప్రతి ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నిరసన వ్యక్తం చేస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించకపోయినా రాష్ట్రంలో ప్రతి రంగాన్ని రేవంత్ రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు తీసుకువెళ్తుందన్నారు. ఢిల్లీ



జంతర్ మంతర్ లో నీట్ పరీక్ష పత్రం లీకేజీ పై, యువత ప్రాణాలు తీసుకోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామ చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న దేశ యువతపై బిజెపి ప్రభుత్వం జరిపించిన లాఠీచార్జ్ ని అక్రమ అరెస్ట్ లను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు పురపాలక చైర్ పర్సన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు సొసైటీ చైర్మన్ మెట్ల రామకృష్ణ,జిల్లా కాంగ్రెస్ కమిటి సభ్యులు జీవి భద్రం,ఇల్లందు మండలం,టౌన్ పార్టీ మాజీ అధ్యక్షులు పులి సైదులు, దొడ్డ డేనియల్,బయ్యారం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జూలకంటి సీతారాం రెడ్డి,ఇల్లందు పట్టణ మహిళ అధ్యక్షురాలు గాలి స్వరూప,కౌన్సిలర్లు ఎస్కె సైదుమియా, అజ్మీరా వంశీ, గోపగాని రాజు గౌడ్, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మి,రంప రమ్య, నీరుడు ఉపేంద్ర,ఉల్లింగ విజయలక్ష్మి,నీలపు రమేష్, కొర్లపాటి శివ కిరణ్,మార్కెట్ కమిటి డైరెక్టర్ కుంజా వసంతరావు,సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు పాయం స్వాతి, సర్పంచులు పాయం లలిత,ఈసం బాలకృష్ణ, వల్లాల మంగమ్మ,సనప సావిత్రి, బోడా కిషోర్,భుక్యా ప్రవీణ్ నాయక్,ఉపసర్పంచ్ లు ఆరెం కిరణ్,ధరావత్ చంద్రశేఖర్, కో ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి,నాయకులు పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్,చెన్నూరి శ్రీను,గందె సదానందం,చిల్లా శ్రీనివాస్,సిహెచ్ రమేష్,ఎండీ. మునావర్,కమల్ కోరి,ఉపేందర్,ఎస్కె. జానీ,కల్తీ పద్మ,ప్రసన్న కుమార్,జాన్సన్,భుక్యా వీరన్న,వెంకటనారయణ, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1, వెలుగుమట్లకు అంబేద్కర్ మనవడు రాక..



అక్షర కలం/ ఖమ్మం రూరల్ :

ఖమ్మం : ఆగస్టు 1నా వెలుగుమట్లలో సంపూర్ణ వెలుగు కొరకు నిరసన ర్యాలీ సందర్భంగా శివరాత్రి కృష్ణ అధ్యక్షతన వెలుగుమట్లలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా జేఏసీ కార్యదర్శి పోడకంటి రాంబాబు మాట్లాడుతూ భూదాన భూమిలో నివాసం ఉంటున్న పేద ప్రజల ఇళ్లను అత్యంత దారుణంగా అమానుషంగా తుమ్మల నాగేశ్వరరావు నేలమట్టం చేసిన సంగతి తెలిసినదే.. ఆ తర్వాత బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ మరియు బాధితుల నేతృత్వంలో పోరాటాన్ని రూపొందించి అదే వెలుగుమట్లలో 311 ఇళ్లను సాధించుకున్నారు.. ఇంకా 500 మంది బాధితులు ఉన్నారు.. అక్కడ భూదాన భూమి ఉంది ఆ 500 మంది కూడా న్యాయం చేయమని గత మూడు నెలలుగా ఆయా రూపాల్లో ఉద్యమం చేస్తున్న సందర్భంలో అధికారులు కాస్తంత కనికరం చూపిన స్థానిక ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు అడ్డుపడుతున్న విషయం అర్థమవుతుంది కనుక జేఏసీ మరియు బాధితులు ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి ఆసన్నమైంది.. కనుక ఒకటవ తారీఖున ప్రేలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నాం ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ గారు, జస్టిస్ చంద్ర కుమార్ గారు మాజీ హైకోర్టు న్యాయమూర్తి, బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా,, విశారదన్ మహరాజ్, ఆర్ పి ఐ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ మేజర్ చంద్రకాంత్, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు తదిరులు ఈ నిరసన ర్యాలీలో పాల్గొంటారు కనుక అభ్యుదయవాదులు మానవతావాదులు ఈ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీ నవ్య, సుమలత, లావణ్య, మౌనిక, అమిద్, పాషా, రాంబాబు, రాము, తదిరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి .. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 22:

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సిఐ రవీందర్ తో కలిసి సందర్శించి భద్రతా చర్యలలో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటు, భోజనశాల, వంటశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, బాలికల భద్రత దృష్ట్యా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ బిపిసి విద్యార్థులతో మాట్లాడుతూ, విద్యా బోధన నాణ్యత పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల



ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహశీల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించారు. ప్రజల నుండి సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో జాగ్రత్త వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రక్రియ వేగవంతానికి బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత సహకారం తీసుకోవాలని తెలిపారు. భూభారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. మందమర్రి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని తహశీల్దార్ సతీష్ కుమార్, బెల్లంపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ, భూభారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి భూభారతి, సాదా బైనమా, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి సబ్ కలెక్టర్, కాసిపేట మండల తహశీల్దార్ సునీల్, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ తో కలిసి కాసిపేట ప్రాంతంలో సింగరేణి నూతన ఓపెన్ కాస్ట్ కొరకు స్థల పరిశీలన చేశారు. తాండూర్ మండల తహశీల్దార్ జ్యోత్స్న, సింగరేణి సంస్థ గోలేటి ఏరియా జనరల్ మేనేజర్ లతో కలిసి తాండూర్ ప్రాంతంలో స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామా, భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 22:

జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాదాబైనామా, భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. బుధవారం జిల్లాలోని చెన్నూరు మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదా బైనామా, భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకొని పెండింగ్లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయి విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్, సంబంధిత



అధికారులతో కలిసి పరిశీలించారు. రీ-సర్వే పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని, పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. రీ-సర్వే కార్యక్రమానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని, సంబంధిత అధికారులు రైతుల సమన్వయంతో కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల తహశీల్దార్ మల్లిఖార్జున్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు బ్యాంకులు కీలకం

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 22:

మహిళా సంఘాల ఆర్థిక సాధికారతలో బ్యాంకులు కీలకపాత్ర పోషిస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. బుధవారం మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతను మరింత బలోపేతం చేయడం, బ్యాంక్ లింకేజీ ప్రక్రియను వేగవంతం చేయడం, మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులు--సెర్ఫ్ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెర్ఫ్ డే - ఎన్ఆర్ఎల్ఎం స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్ అంశంపై ఒకరోజు అవగాహన శిక్షణా కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు బ్యాంకులు, సెర్ఫ్ అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. మహిళా



సంఘాలకు సకాలంలో, అవసరమైన మేరకు రుణాలు మంజూరు చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. బ్యాంక్ లింకేజ్, రుణాల మంజూరు, క్రెడిట్ లిమిట్ల పునరుద్ధరణ, పెండింగ్ రుణ దరఖాస్తుల సత్వర పరిష్కారం, వార్షిక రుణ లక్ష్యాల సాధన, మహిళా సంఘాలకు నాణ్యమైన ఆర్థిక సేవలను మరింత సమర్థవంతంగా అందించే విధానాలపై సమగ్రంగా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. బ్యాంకులు--సెర్ఫ్ మధ్య మరింత సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్ లక్ష్యాలను విజయవంతంగా సాధించాలని, ప్రతి మహిళా సంఘానికి అవసరమైన బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రతి బ్యాంకు తన వంతు సహకారం అందించాలని తెలిపారు.

### వర్షాకాలంలో పారిశుద్ధ్యం, నీటి పారుదలపై ప్రత్యేక దృష్టి సారించాలి

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్ తో కలిసి పరిస్థితులను పరిశీలించి వర్షపు నీటి పారుదల, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలపై సమీక్షించారు. వర్షాకాలంలో ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మున్సిపల్ సిబ్బంది చేపట్టే చెత్త సేకరణ కార్యక్రమానికి సహకరించాలని, వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా చూసుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, తద్వారా దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, మంచిర్యాల, పెద్దపల్లి, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల రీజినల్ మేనేజర్లు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు, బ్రాంచ్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, బ్యాంక్ లింకేజ్ విభాగ అధికారులు, మెప్మా జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లు సిఎంఆర్ వడ్ల బకాయిలు చెల్లించాలి...అదనపు కలెక్టర్ మధుమోహన్.

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

జిల్లాలోని రైస్ మిల్లర్లు 2022-23 రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన వడ్లకు సంబంధించిన బకాయిలను చెల్లించాల్సి ఉందని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు.బుధవారం ఐడిఓసిలోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రైస్ మిల్లర్లతో సమావేశమై మాట్లాడారు. మూడేళ్ల కిందట 36,814.800 మెట్రిక్ టన్నుల వడ్లను రైతుల నుంచి సేకరించి జిల్లాకు చెందిన 33 మంది మిల్లర్లకు అప్పగించడం జరిగిందన్నారు. ఇందులో ఒక మిల్లర్ మాత్రమే పూర్తిగా ధాన్యానికి సంబంధించిన పూర్తి డబ్బులు చెల్లించారని, మిగతావారు పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. ఆ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యం చాలా వరకు నాణ్యత బాగోలేదనే విమర్శలు రావడంతో ప్రభుత్వం కొంతకాలానికి వేలంపాట ద్వారా అమ్మేందుకు నిర్ణయించిందన్నారు. వేలంపాటలో హక్కులు దక్కించుకున్న వ్యక్తి కొంత ధాన్యం మాత్రమే తీసుకోవడంతో మిగిలిన ధాన్యముకు సంబంధించిన బకాయిలను మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశాలు ఇవ్వగా చాలామంది మిల్లర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. ప్రభుత్వం క్వింటాల్ కు రూ.2236 చొప్పున వడ్ల డబ్బులు చెల్లించాలని ఆదేశించగా, మిల్లర్లు రూ.1830 మాత్రమే చెల్లిస్తామనడం సరికాదన్నారు. మిల్లర్ల వద్ద ఉన్న ధాన్యానికి సంబంధించిన బకాయిలను చెల్లించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, ఎన్ ఫోర్స్ మెంట్ డిటి ప్రశాంత్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రామలింగేశ్వర కామ్లే, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955